# ద్రవ్యోల్బణం

1. సాధారణ ధరల స్థాయిలో స్థిరమైన, గ్రహించదగిన పెరుగుదల పరిస్థితి?

జ. ద్రవ్యోల్బణం

2. ఆర్థిక విధాన రూపకల్పనలో ప్రాముఖ్యాన్ని సంతరించుకున్న ప్రధాన ఆర్థిక అంశం?

జ. ద్రవ్యోల్బణం

3. సాధారణ ధరల స్థాయిలో నిరంతర పెరుగుదల, డబ్బు విలువ పతనంతో కూడిన స్థితి?

జ. ద్రవ్యోల్బణం

4. నిర్విరామంగా ధరలు పెరగడాన్నేమంటారు?

జ. ద్రవ్యోల్బణం

5. కరెన్సీ నోట్లను అధికంగా జారీ చేయడాన్నే ద్రవ్యోల్బణమంటారని నిర్వచించిన శాస్త్రవేత్త?

జ. హాట్రే

6. ద్రవ్యోల్బణమంటే అధిక ద్రవ్యం తక్కువ వస్తువులను వెంటాడడం అని నిర్వచించింది?

జ. డాల్టన్

7. వాస్తవిక ఆదాయం కంటే ద్రవ్య ఆదాయం ఎక్కువగా ఉండడాన్నే ద్రవ్యోల్బణం అంటారన్నది?

జ. ఎ.సి. పిగూ

8. 'ద్రవ్య విలువ పడిపోవడం అంటే ధరలు పెరగడాన్ని ద్రవ్యోల్బణమని చెప్పొచ్చు'అన్నది?

జ. క్రౌథర్

9. వస్తువుల సప్లైకి, డిమాండ్‌కు మధ్య ఏర్పడే అసమతౌల్యం వల్ల వస్తువుల ధరలు పెరగడాన్నే?

జ. ద్రవ్యోల్బణం అంటారు

10. అభివృద్ధి చెందుతున్న దేశాలకు ముఖ్యంగా భారతదేశానికి ఎటువంటి ద్రవ్యోల్బణం వర్తిస్తుంది?

జ. డిమాండ్ పుల్ ద్రవ్యోల్బణం

11. ప్రభుత్వ లేదా ప్రైవేటు లేదా రెండింటి పెట్టుబడి వ్యయం పెరగడం వల్ల మొత్తం డిమాండ్ నిరంతరాయంగా పెరిగినట్లయితే దాన్ని ఏమంటారు?

జ. డిమాండ్ పుల్ ద్రవ్యోల్బణం

SAKSHI

12. సమిష్టి డిమాండ్, సమిష్టి సప్లై కంటే ఎక్కువగా ఉన్నందువల్ల ఏర్పడే ద్రవ్యోల్బణం?

జ. డిమాండ్ ప్రేరిత ద్రవ్యోల్బణం

13. డిమాండ్ ప్రేరిత ద్రవ్యోల్బణాన్ని నివారించడానికి దేన్ని తగ్గించాలి?

జ. సమిష్టి డిమాండ్

14. ఉత్పత్తి వ్యయం పెరుగుదల వల్ల ధరలస్థాయి పెరిగి ద్రవ్యోల్బణం ఏర్పడితే దాన్ని ఏమంటారు?

జ. వ్యయ ప్రేరిత ద్రవ్యోల్బణం

15. వ్యయ ప్రేరిత లేదా వ్యయ ప్రభావిత ద్రవ్యోల్బణాన్ని నివారించడానికి దేన్ని తగ్గించాలి?

జ. ఉత్పత్తి వ్యయం

16. వస్తువుల ధరలు పెరిగి శ్రామికుల జీవన ప్రమాణ స్థాయి తగ్గినప్పుడు ఏర్పడే ద్రవ్యోల్బణం?

జ. వాస్తవిక ద్రవ్యోల్బణం

17. కొంతమంది ఆర్థిక వేత్తల ప్రకారం ఏ రకమైన ద్రవ్యోల్బణం ఆర్థికాభివృద్ధికి దోహదపడుతుంది?

జ. పాకుతున్న ద్రవ్యోల్బణం

18. పాకుతున్న ద్రవ్యోల్బణంలో ధరలస్థాయిలో పెరుగుదల సంవత్సరానికి ఎంత శాతంలోపే ఉంటుంది?

జ. మూడు

19. ధరల స్థాయిలో పెరుగుదల కొంచెం ఎక్కువగా ఉండే ద్రవ్యోల్బణం?

జ. నడుస్తున్న ద్రవ్యోల్బణం

20. నడుస్తున్న ద్రవ్యోల్బణంలో ధరల స్థాయిలో పెరుగుదల రేటు సంవత్సరానికి ఎంత శాతం లోపు ఉంటుంది?

జ. 3 నుంచి 4 శాతం

21. ఏ రకమైన ద్రవ్యోల్బణం వల్ల ఆర్థిక వ్యవస్థలో అనేక చెడు ఫలితాలు ఏర్పడుతాయి?

జ. పరుగెడుతున్న ద్రవ్యోల్బణం

22. పరుగెడుతున్న ద్రవ్యోల్బణంలో ధరల పెరుగుదల ఎలా ఉంటుంది?

జ. చాలా ఎక్కువగా

23. పరుగెడుతున్న ద్రవ్యోల్బణంలో ధరల పెరుగుదల సుమారుగా?

జ. 10 శాతం

24. ధరల పెరుగుదల విపరీతంగా, అతివేగంగా, నిరాటంకంగా జరిగే ద్రవ్యోల్బణం?

జ. అతి ద్రవ్యోల్బణం

25. ఏ రకం ద్రవ్యోల్బణంలో ధరలు ఆకాశాన్ని అంటుతాయి?

జ. అతి ద్రవ్యోల్బణం

26. ద్రవ్యోల్బణాన్ని రేషనింగ్, ప్రభుత్వం కంట్రోళ్లు, ఇతర నియంత్రణా సాధనాల ద్వారా అదుపు చేస్తే ధరలు తగ్గి ద్రవ్యోల్బణం అదుపు అవుతుంది. ఇది ఏ రకమైన ద్రవ్యోల్బణం?

జ. అణచిన ద్రవ్యోల్బణం

27. అణిచిన ద్రవ్యోల్బణం ప్రకారం ప్రభుత్వ నియంత్రణలను సడలిస్తే తిరిగి ధరల స్థాయి?

జ. పెరుగుతుంది

28. నిర్మాణ సంబంధమైన ద్రవ్యోల్బణం ఏ దేశాల్లో ప్రస్ఫుటంగా కనిపిస్తుంది?

జ. లాటిన్ అమెరికా (దక్షిణ అమెరికా)

29. భారతదేశంలోని ద్రవ్యోల్బణ ధోరణులు ఎటువంటివి?

జ. మిశ్రమమైనవి

30. ద్రవ్యోల్బణం ప్రభావం కొన్ని వర్గాల ప్రజలకు అనుకూలంగా, మరికొన్ని వర్గాల ప్రజలకు?

జ. ప్రతికూలంగా ఉంటుంది

31. స్థిర ఆదాయ వర్గాలకు చెందిన వారి ఆదాయం, ధరల పెరుగుదలతో పాటు పెరగదు కాబట్టి దేని వల్ల వారు ఇబ్బంది పాలవుతారు?

జ. ద్రవ్యోల్బణం

32. స్థిర ఆదాయ వర్గాల వారికి ఉదాహరణ?

జ. పించనుదార్లు, ఇంటి అద్దెల మీద ఆధారపడి జీవించేవారు

33. ద్రవ్యోల్బణం వల్ల ద్రవ్యం విలువ?

జ. క్షీణిస్తుంది

34. ద్రవ్యోల్బణం ప్రభావం వల్ల నష్టపోయేవారు?

జ. శ్రామిక వర్గం, రుణదాతలు, వినియోగదారులు

35. ద్రవ్యోల్బణం ప్రభావం వల్ల లాభపడేవారు?

జ. ఉద్యమదారులు, రుణ గ్రహీతలు

36. ద్రవ్యోల్బణం ఆర్థిక వ్యవస్థలో వేటిని పెంచుతుంది?

జ. ఆదాయ అసమానతలు

37. ఓ సంవత్సర కాలంలో ధరల సూచీ సంఖ్యలో (P.I.M) వచ్చిన మార్పు శాతాన్ని ఏమంటారు?

జ. ద్రవ్యోల్బణ రేటు

38. ద్రవ్యోల్బణం వేటి మీద ప్రభావం కలిగి ఉంటుంది?

జ. పంపిణీ, ఉత్పత్తి

39. ద్రవ్యోల్బణం ఏర్పడినప్పుడు ధరలు పెరగడంతో ఎవరికి ప్రోత్సాహకంగా ఉంటుంది?

జ. ఉత్పత్తి దారులకు

40. ధరల పెరుగుదల దేనిమీద అనుకూల ప్రభావాన్ని కలుగజేస్తుంది?

జ. ఉత్పత్తి

41. ద్రవ్యోల్బణం వల్ల ఏ స్థాయి పెరుగుతుంది?

జ. ఉద్యోగితా స్థాయి

42. ద్రవ్యోల్బణం వల్ల ధరలు పెరిగి, ఎగుమతులు తగ్గి విదేశీ వ్యాపారంలో ఏర్పడేది?

జ. లోటు

43. ధనవంతులను మరీ ధనవంతులుగాను, పేదవారిని నిరుపేదలుగాను తయారు చేసే ఆదాయ అసమానతల పరిస్థితి?

జ. ద్రవ్యోల్బణ పరిస్థితులు

44. ద్రవ్యోల్బణాన్ని నివారించడానికి కృషి చేసేది?

జ. ప్రభుత్వం

45. ద్రవ్యోల్బణాన్ని నివారించడానికి ప్రభుత్వం నిర్వహించే చర్యలు?

జ. ద్రవ్యపరమైన చర్యలు, కోశ విధానాలు

46. ద్రవ్యపరమైన చర్యలు ఆర్థిక వ్యవస్థలో దేనిని క్రమబద్ధం చేస్తాయి?

జ. ద్రవ్య సప్లయ్

47. కేంద్ర బ్యాంకు పరిమాణాత్మక, గుణాత్మక పరపతి నియంత్రణ ద్వారా దేనిని నియంత్రిస్తుంది?

జ. ద్రవ్య సప్లయ్

48. ద్రవ్యోల్బణ కాలంలో ప్రభుత్వం ఏ బడ్జెట్‌ను ప్రవేశపెట్టాలి?

జ. మిగులు బడ్జెట్

49. పన్ను రేట్లను పెంచడం, కొత్తగా పన్నులు విధించడం వంటి వాటిని ఏమంటారు?

జ. కోశపరమైన చర్యలు

50.ద్రవ్యోల్బణకాలంలో బ్యాంకులు వేటినిక్రమబద్ధం చేయడంద్వారా ద్రవ్య సప్లయ్‌ని నియంత్రిస్తాయి?

జ. పరపతి

SAKSHI